ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 26.06.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. బీజేపీ సీనియర్ ఎంపీ ఓం బిర్లా లోక్‌సభ స్పీకర్‌గా మరోసారి ఎన్నికయ్యారు.
2. ప్రధానమంత్రి నరేంద్రమోదీ కొత్త మంత్రి మండలి సభ్యులను ఈరోజు లోక్ సభకు పరిచయం చేశారు.
3. భారతీయ న్యాయ సంహిత 2023, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 2023, భారతీయ సాక్ష్యా అధినియం 2023 అనే మూడు కొత్త క్రిమినల్ చట్టాలు జులై 1వ తేది నుండి అమలులోకి రానున్నాయి.
4. ఈరోజు ప్రపంచ మాదక ద్రవ్య వ్యతిరేక దినాన్ని పాటిస్తున్నారు.

**LS SPEAKER**

బీజేపీ సీనియర్ ఎంపీ ఓం బిర్లా లోక్‌సభ స్పీకర్‌గా మరోసారి ఎన్నికయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థిగా కె. సురేష్ పోటీకి నిలబడగా ప్రతిపక్షాలు సభలో ఓటింగ్ కోసం ఒత్తిడి చేయకపోవడంతో ఓంబిర్లా మూజువాణీ ఓటుతో స్పీకర్ గా తిరిగి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ , పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు బిర్లాను అభినందిస్తూ స్పీకర్ ఆసనం వేదిక వద్దకు తీసుకెళ్లారు. అంతకుముందు , ఈ ఉదయం సభ సమావేశమైనప్పుడు , ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఇతర 12 మంది NDA పక్ష నాయకులు ఓం బిర్లాను స్పీకర్‌గా ఎన్నుకునే తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ప్రతిపక్షం వైపు నుండి , శివసేన నాయకుడు అరవింద్ సావంత్ ,

NCP కి చెందిన సుప్రియా సూలే , SP కి చెందిన ఆనంద్ భదౌరియా సురేష్‌కు అనుకూలంగా ప్రతిపాదన ప్రవేశపెట్టారు.

NSD

**PM-OM BIRLA:**

లోక్ సభకు రెండవ పర్యాయం స్పీకర్ గా ఎన్నికైన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఓం బిర్లాను అభినందించారు. ఆయన ఆలోచనలు, అనుభవం వల్ల సభకు విశేషంగా లబ్ది చేకూరుతుందని మోదీ సామాజిక మాధ్యమంలో తెలిపారు.

**NSD**

## REV PM-EMERGENCY

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా – ఎమర్జెన్సీ రోజులను తీవ్రంగా ఖండించినందుకు , ఆ సమయంలో చేసిన అతిక్రమణలను ఎత్తిచూపడంతో పాటు ప్రజాస్వామ్యాన్ని అణిచి వేసిన తీరును ప్రస్తావించినందుకు - సంతోషంగా ఉందని - ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 50 ఏళ్ల క్రితమే ఎమర్జెన్సీ విధించారని , అయితే రాజ్యాంగాన్ని అతిక్రమించి, ప్రజాభిప్రాయాన్ని కట్టడి చేసి , సంస్థలను ధ్వంసం చేసినప్పుడు - ఏమి జరుగుతుందనే విషయాన్ని - నేటి యువత తెలుసుకోవడం చాలా ముఖ్య మని - ప్రధానమంత్రి సామాజిక మాధ్యమ పోస్ట్‌లో పేర్కొన్నారు.

NSD

## BJP CONGRESS

పార్లమెంట్‌లో ప్రతులను ప్రదర్శిస్తూ - రాజ్యాంగాన్ని పరిరక్షించలేమని , దానికి నిజమైన గౌరవం ఇవ్వాలని - బీజేపీ కాంగ్రెస్ ను విమర్శించింది. బిజెపి అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర న్యూఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ.... కాంగ్రెస్ ఎంపీలు - రాజ్యాంగ పరిరక్షకులుగా మారేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. అధికార దురాశతో 1975లో కాంగ్రెస్ ఎమర్జెన్సీ విధించిందని, 22 మంది కస్టడీ మరణాలు , అంతర్గత భద్రతా చట్టం తో సహా ఎమర్జెన్సీ సమయంలో ఎదుర్కొన్న కష్టాలను ప్రస్తావించారు.

NSD

**LOK SABHA:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ కొత్త మంత్రి మండలి సభ్యులను ఈరోజు లోక్ సభకు పరిచయం చేశారు. స్పీకర్ ఎన్నికల అనంతరం మోదీ కేంద్ర మంత్రులు, స్వతంత్ర హోదా కలిగిన సహాయ మంత్రులు, ఇతర సహాయ మంత్రులను దిగువ సభకు పరిచయం చేశారు. అనంతరం స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ... 1975 జూన్ 25న విధించిన అత్యవసర పరిస్థితిని ఖండించారు. ఆ సందర్భంలో జరిగిన అకృత్యాలను ఎదురించి ప్రజాస్వామ్య పరిరక్షణ బాధ్యతను కాపాడిన వారిని ప్రశంసించారు. భారతదేశ చరిత్రలో ఎమర్జెన్సీని చీకటి అధ్యాయంగా అభివర్ణించారు. ఓం బిర్లా ఈ వ్యాఖ్యలు చేస్తున్నప్పుడు కాంగ్రెస్ సభ్యులు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ... నిరసన వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు రాజ్యాంగాన్ని కించపరిచే విధంగా ఉన్నాయని విమర్శించారు. అత్యవసర పరిస్థితి కాలంలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాప సూచికంగా సభ ఒక నిమిషం మౌనం పాటించింది. అనంతరం అత్యవసర పరిస్థితిని ఖండిస్తూ... లోక్ సభ తీర్మానం ఆమోదించి వాయిదా పడింది.

**NSD**

## NEW CRIMINAL LAWS

భారతీయ న్యాయ సంహిత 2023, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 2023, భారతీయ సాక్ష్యా అధినియం 2023 అనే మూడు కొత్త క్రిమినల్ చట్టాలు జూలై 1వ తేది నుండి అమలులోకి రానున్నాయి. ఈ బిల్లులను గత ఏడాది శీతాకాల సమావేశాల సందర్భంగా పార్లమెంటు ఆమోదించింది. ఈ చట్టాలు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండి, సమర్థవంతమైన న్యాయ వ్యవస్థను రూపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. కొత్త క్రిమినల్ చట్టాల ముఖ్య నిబంధనలలో భాగంగా జరిగిన సంఘటనలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం, పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ దాఖలు చేయడం, బాధితులు ఎఫ్ఐఆర్ కాపీని ఉచితంగా పొందడం వంటివి ఉన్నాయి. ఇవే కాకుండా, అరెస్టు అయిన వ్యక్తి తన పరిస్థితి గురించి వివరించడానికి హక్కు ఉంటుంది. కొత్త చట్టాల్లో - మహిళలు, పిల్లలపై నేరాలకు సంబంధించిన పరిశోధనలకు కూడా ప్రాధాన్య మిచ్చారు. కేసుకు సంబంధించిన సమాచారాన్నంతా నమోదు చేసి, రెండు నెలల్లోగా పరిష్కరించాలని ఈ చట్టాలు పేర్కొంటున్నాయి.

NSD

**DRUG DAY:**

ఈరోజు ప్రపంచ మాదక ద్రవ్య వ్యతిరేక దినాన్ని పాటిస్తున్నారు.

ఈ సందర్భంగా పలు సమావేశాలు, కార్యక్రమాలు, అవగాహన ర్యాలీలు నిర్వహిస్తున్నారు. **మాదక ద్రవ్యాల వినియోగం, వాటి అక్రమ రవాణ కోసం కృషి చేయాలన్నది** ఈ సంవత్సరపు ఇతివృత్తం. ఈనెల 12 నుంచి నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో దేశ వ్యాప్తంగా నశా ముక్త్ భారత్ పక్షోత్సవాన్ని నిర్వహించింది. తెలంగాణలో ఈ సందర్భంగా పలు కార్యక్రమాలు ఏర్పాటయ్యాయి. జిల్లాల వారిగా మాదక ద్రవ్య వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు జరిగినట్లు వార్తలందాయి.

**NSD/DESK**

## INTERNATIONAL DAY AGAINST DRUG ABUSE

ప్రపంచవ్యాప్తంగా ఈరోజు మాదకద్రవ్యాల దుర్వినియోగం , అక్రమ రవాణా దినాన్ని జరుపుకుంటున్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లో, పెరుగుతున్న మాదకద్రవ్యాల దుర్వినియోగం , అక్రమ రవాణా సమస్యను ఎదుర్కోవాలనే లక్ష్యంతో ఇటానగర్ జిల్లా యంత్రాంగం ఈరోజు అవగాహన కార్యక్రమాల ను నిర్వహించింది. రామకృష్ణ మిషన్ ఆస్పత్రి నుంచి - ఆకాశ్ దీప్ వరకు ర్యాలీ నిర్వహించారు. బాగే తినాలి నుండి NERIST గేట్ వరకు మరో ర్యాలీ కూడా జరిగింది. మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే ప్ర భావాలపై అవగాహన కల్పించేందుకు విద్యార్థులు, వాలంటీర్లు, స్థానిక సంస్థలతో సహా వివిధ వర్గాలు రెండు ర్యాలీలు నిర్వహించాయి. ఈ సందర్భంగా వీధి నాటకాలు కూడా ప్రదర్శించారు. వీటికి ప్రజల నుంచి మంచి ఆదరణ లభించింది.

NSD

**MEDIA:**

10 దేశాలకు చెందిన 21 మంది మీడియా ప్రతినిధులు నాలుగు రోజుల పర్యటన కోసం హైదరాబాద్ చేరుకున్నారు. తెలంగాణకు ప్రత్యేకమైన పర్యాటక, సాంస్కృతిక, పారిశ్రామిక, విద్యా కేంద్రాలను వీరు సందర్శిస్తారు. సమాచార, ప్రజా సంబంధాలు, ప్రోటోకోల్ అధికారులు

విమానాశ్రయం వద్ద విదేశీ మీడియా ప్రతినిధులకు స్వాగతం పలికారు. తూర్పు ఆసియా, యూరేషియా, మధ్య ప్రాశ్యం, జార్జియా, అర్మేనియా, ఇరాన్, బెలారస్, తుర్క్మెనిస్థాన్, కిర్గిజ్ రిపబ్లిక్, తజకిస్తాన్, ఉజ్బెకిస్థాన్, మంగోలియా, కజకిస్థాన్ దేశాలకు చెందిన ఈ మీడియా ప్రతినిధులు గోల్కొండ కోటా, శిల్పారామం, రెడ్డి ల్యాబరేటరీస్, స్కైరూట్ ఏరో స్పేస్ సెంటర్, టి హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, రామోజీ ఫిల్మ్ సిటి, తదితర ప్రాంతాలను సందర్శిస్తారు. ఈ ప్రతినిధుల వెంట విదేశీ దౌత్య కార్యాలయ అధికారులు కూడా ఉన్నారు.

**PN**

## JAISHANKAR MYANMAR FM

భారత సరిహద్దులోని మయన్మార్‌లో కొనసాగుతున్న హింస , అస్థిరత ప్రభావంపై భారతదేశం ఆందోళన చెందడం గురించి మన విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ మయన్మార్ విదేశాంగ మంత్రితో చర్చించారు. ఈరోజు న్యూఢిల్లీకి వచ్చిన మయన్మార్ ఉప ప్రధాన మంత్రి, విదేశాంగ మంత్రి - యు థాన్ ష్వేతో డాక్టర్ జైశంకర్ సమావేశమయ్యారు. సరిహద్దులో ఆందోళన పరిస్థితిని పరిష్కరించడంలో సంబంధిత భాగస్వాములను చేర్చేందుకు భారత్ సిద్ధంగా ఉందని మంత్రి చెప్పారు. చట్టవిరుద్ధమైన మాదక ద్రవ్యాలు , ఆయుధాలు, వ్యక్తుల అక్రమ రవాణా ప్రధాన సవాళ్లుగా ఉన్నాయని డాక్టర్ జైశంకర్ పేర్కొన్నారు. మ్యా వడ్డీలో చిక్కుకున్న భారతీయులను త్వరగా వెనక్కి తీసుకురావడానికి సహకరించాలని జై శంకర్ యు థాన్ ష్వే ను కోరారు. మయన్మార్ కు ఎటువంటి సహాయం చేయడానికైనా భారత్ సిద్ధంగా ఉందని జై శంకర్ హామీ ఇచ్చారు.

NSD

**TJUDA:**

తెలంగాణలో హైదరాబాద్ లోని ఉస్మానియా, సికింద్రాబాద్ లోని గాంధి ఆసుపత్రులు, హన్మకొండ లోని కాకతీయ వైద్య కళాశాల భవనాలకు 204 కోట్ల 85 లక్షల రూపాయలతో మరమ్మత్తులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా పరమైన అనుమతి ఇచ్చింది. గత అర్ధరాత్రి నుంచి చేస్తున్న జూనియర్ డాక్టర్ల సమ్మె విరమింపజేసేందుకు వారి ప్రతినిధులతో చర్చలు జరిపిన మీదట ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. నిధుల విడుదలకు సంబంధించి

ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులతో జూనియర్ డాక్టర్లు సమ్మె విరమించారని ప్రభుత్వ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చోంగ్తు తెలిపారు.

**PN**

**BJP CONGRESS**

BJP today hit out at Congress saying that Constitution cannot be protected by showing copies in Parliament and there should be genuine respect for it. Addressing media in New Delhi, party spokesperson Sambit Patra said Congress MPs are trying to appear as protectors of the Constitution. He pointed out that Congress imposed Emergency in 1975 for greed of power. He mentioned the hardships faced during the Emergency, including changes to the Maintenance of Internal Security Act and custodial deaths of 22 persons.

**<><>Suparna/1735 hrs**

**NEW CRIMINAL LAWS**

The three New Criminal Laws- Bharatiya Nyaya Sanhita, 2023, Bharatiya Nagarik Suraksha Sanhita, 2023 and Bharatiya Sakshya Adhiniyam, 2023, will come into force from 1st of next month. These Bills were passed by the Parliament during the winter session last year. The new criminal laws mark a significant step towards empowering Indian citizens. These laws aim to create a more accessible, supportive, and efficient justice system for everyone. The key provisions of the new criminal laws include Reporting Incidents Online, Filing FIR at Any Police Station as well as the victims getting free copy of FIR. Apart from this, in the event of an arrest, the individual has the right to inform a person of his choice about their situation. The new laws have also prioritized the investigations for offences against women and children, ensuring timely completion within two months of recording information.

In the new criminal laws, it has become mandatory for forensic experts to visit crime scenes for serious offenses and collect evidence. Summons can now be served electronically, expediting legal processes, reducing paperwork, and ensuring efficient communication between all parties involved. As per sources, the government held regular meetings with States and UTs and they are fully geared up in terms of technology, capacity building and awareness generation to implement the new Criminal Laws from 1st of July. Sources added, as the new Criminal Laws laid